## ప్రశ్న:

### " 'చర్చ్' అనే మాటకు అర్థమేమి?"

## జవాబు:

దేవుడు భూమ్యాకాశములను సృజించినప్పుడు దేవదూతలు ఆయన యెదుట ఉన్నారు: "ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినప్పుడు దేవదూతలందరును ఆనందించి జయధ్వనులు చేసినప్పుడు" (దాని మూలరాతిని వేసిన వాడెవడు?) (యోబు 38:7; KJV). ఈ విశ్వాన్ని నిర్మించక ముందే, "ఉన్నవాడను అనువాడు" (నిర్గమ. 3:14) ఒక సంకల్పాన్ని కలిగియున్నాడు. ఆయన అనంత జ్ఞాన సంపన్నతను బట్టియు, ప్రేమాతిశయమును బట్టియు, ప్రభువైన యేసు రక్తముద్వారా "చర్చ్" అని సాధారణంగా పిలువబడే ఒక *ekklesia*ను, ఒక పిలువబడిన జనాన్ని కట్టాలని సంకల్పించాడు (ఎఫెసీ. 1:7-9; 3:21; 1 పేతురు 1:18-21).

ఆ సంఘము (చర్చ్)లో, శ్లాఘించే అసంఖ్యాకములగు దేవదూతల కండ్లముందు, దేవుని అనంత జ్ఞానము ప్రదర్శింపబడాలి (ఎఫెసీ. 3:10, 11). తన *ekklesia*, తన సంఘమును (చర్చ్) కట్టుదునని ప్రభువైన యేసు వాగ్దానం చేయక పూర్వమే, ఆశ్చర్యకరమైనది ఏదో ప్రత్యక్షం కాబోతున్నదని, దాన్ని దేవదూతలు తొంగి చూడగోరుతున్నారు (Gk: *parakupto*[1]; 1 పేతురు 1:12).

అప్పటిలో అటు దేవదూతలకుగాని యిటు నరులకుగాని దేవుని సంకల్పము పూర్ణంగా బయలుపరచబడలేదు. అది మర్మముగా ఉంది (ఎఫెసీ. 3:3, 4). ఏ మంచి సంగతులు సంఘములో నెరవేర్చబడతాయో వాటిని ఎవరూ చూడలేదు, ఏ చెవికి వినబడలేదు, ఏ హృదయానికి గోచరమూ కాలేదు (యెషయా 64:4; 1 కొరింథీ. 2:9, 10).

తాము వ్రాసిన మాటలకు భావం ప్రవక్తలే శ్రద్ధగా వెదికారు (మత్తయి 13:17; 1 పేతురు 1:10). కడకు, దేవుడు కోరుకున్న సంవత్సరము, నెల, దినము, సమయము ప్రకారం కాలం సంపూర్ణమయ్యింది. చిట్టచివరికి, పరలోకములోని ప్రధానులకును అధికారులకును సంఘము ద్వారా దేవుని యొక్క నానావిధమైన జ్ఞానము తెలియజేయబడింది (గలతీ. 4:4; ఎఫెసీ. 3:10, 11; ప్రకటన 9:15).

### లోకవ్యాప్తంగా పిలువబడిన ప్రజలు

వార్తా పత్రికల విలేకరులకుగాని యింకా యితరులకుగాని, "క్రీస్తు సంఘం" అనేది మరొక మత శాఖనే తలంపు ఉంటుంది. ఇంతేగాక, కొంతమంది సభ్యులు "క్రీస్తు సంఘ సువార్తికులు," "క్రీస్తు సంఘం యొక్క స్థానిక సంఘాలు," నేను "క్రీస్తు సంఘం వాడిని" అంటూ

మత శాఖల భాషను ఉపయోగిస్తారు,

ఆల్విన్ లారీయనే క్రిస్టియన్ సర్వీస్‌మన్, జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఉన్నప్పుడు క్రీస్తు సంఘం కొరకు టెలిఫోన్ డైరెక్టరీని వెదకాడట. జర్మన్ భాషలో అది *Kirche Christi* అని ఉండాలట; అయితే అది అందులో లేదు. అతడు కనుగొన్నదేమంటే, *Gemeinde Christi* - అంటే, "క్రీస్తు సమాజం."

*Gemeinde* అనే పదం *ekklesia* అనే ప్రభువు మాటను ఆలోచించేలా చేస్తుంది, ఆ పదమే "సంఘము" అని తర్జుమా చేయబడిందిగాని దాని అర్థము – "పిలువబడినవారు" అని. తన పిలువబడిన జనంగా, తన ప్రత్యేకింపబడిన సమాజంగా ఉండడానికి వారు వస్తే వారిని దీవించడానికి ఉద్దేశింపబడిన తండ్రియొక్క ప్రేమ పూరితమైన సంకల్పాన్ని ఈ పదం తెలియజేస్తుంది (మత్తయి 16:18).

ప్రభువైన యేసు ఉపయోగించిన ఈ పదంలో మత సంబంధమైన ఏ భావమూ లేదు. గ్రీకు పురాణం ఆర్ఫేయస్ అనే ఒకని గూర్చి చెప్పుతుంది. అతడు *ekklesian* – అనే అడవి మృగాల మందను థ్రాసియన్ పర్వతాల మీద తనకొరకు ఏర్పరచుకొన్నాడట, అవి అతని మాట వినేవట. (మత్తయి 19:39లో) కార్యాచరణ కొరకు టౌన్ మీటింగుగా ఎఫెసీ పౌరులు కూడితే, వారిని సూచించడానికి– ఆ పదాన్నే లూకా వాడాడు.

పౌలుకు విరోధంగా తమ ద్వేషాన్ని వెళ్లగ్రక్కే అదుపులో లేని అల్లరి మూకను వర్ణించడానికి కూడా లూకా ఈ పదాన్నే వాడాడు (అపొ. 19:32, 41). ఇంతకంటె మరి ఎక్కువగా, ఐగుప్తునుండి వెలుపలికి రప్పించబడి, వాగ్దాన భూమికి పయనించిన ఇశ్రాయేలీయుల జాతీయ రాజ్యాన్ని వర్ణించడానికి ఈ పదం ఉపయోగింపబడింది (అపొ. 7:38). దీనికి తోడు, "నా యొద్దకు రండి" అనే ప్రభువైన యేసు పిలుపుకు లోబడి వచ్చిన జనుల గుంపును సూచించడానికి ప్రభువు ఉపయోగించినట్టు గానే లూకా ఈ పదాన్ని వినియోగించాడు (అపొ. 5:11; 2:47; మత్తయి 11:28; 16:18లను కూడా చూడు).

ఎక్కువ ఇంగ్లీషు బైబిళ్లు *ekklesia*ను "చర్చ్" అని తప్పు తర్జుమా చేశాయి – "బహిరంగ ఆరాధనకై సమర్పించబడిన కట్టడము" (భవనము) అని దాన్ని *Webster's Dictionary* అంటుంది. ఈ నిర్వచనాన్ని బట్టి, "చర్చ్" అనే పదానికినీ *ekklesia* అని ప్రభువైన యేసు వాడిన పదానికినీ ఏ సంబంధమూ లేదు.

పైగా (1525లో విలియం టెండేల్) గ్రీకు క్రొత్త నిబంధననుండి ఇంగ్లీషులోనికి చేసిన తొలి తర్జుమా *ekklesia* ను "చర్చ్" అని తర్జుమా చేయలేదు, "కాంగ్రిగేషన్" అని చేసింది. కింగ్ జేమ్సున్ను తర్జుమా చేసిన (54) ఏభైనలుగురు తర్జుమాదారులకు, Tyndale తర్జుమా అందుబాటులో ఉంది, అది సరియైనదని కూడా వారికి తెలుసు. అయినప్పటికిని, King James I, చర్చ్ ఆఫ్ ఇంగ్లాండుకు అధికారై, Tyndaleను అనుసరించకుండ వారిని ఆపాడు. *Ekklesia*ను "కాంగ్రిగేషన్" అని తర్జుమా చేయనియ్యక, "చర్చ్" అని చేయనాదేశించాడు.[2]

దానికి ఫలితమేమంటే, దైవప్రేరేపిత రచనలలో ఉపయోగించని పదాన్ని ఇంగ్లీషు మాట్లాడే లోకం వాడేటట్లు బలవంత పెట్టబడింది. తన తర్జుమాలో[3] అలెగ్జాండర్ కాంబల్

టిండేలును అనుసరించాడు. అయితే, King James Versionలో ఉన్న "చర్చ్" అనేదే నేటికీ నిలిచియుంది.

"చర్చ్" అనేది శ్రేష్ఠమైన తర్జుమా కాకయుండగా, భౌతికమైన కట్టడానికి అది జనులను నడిపించకయున్నంత కాలం అది లేఖన విరుద్ధమైయుండనవసరం లేదు. నిజంగా చెప్పాలంటే, పిలువబడిన ప్రభువు యొక్క జనులే కట్టడమై (భవనమై) ఉంటారు, అయితే అది భౌతికమైన కట్టడం కాదు. సజీవమైన రాళ్లవలె ఉండి వారు ఆత్మసంబంధమైన మందిరముగా కట్టబడుతున్నారు (1 పేతురు 2:5); క్రైస్తవులు దేవుని "గృహమై" (కట్టడము; KJV) ఉన్నారు (1 కొరింథీ. 3:9). పాపులు "చీకటినుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి" పిలువబడినవారు (1 పేతురు 2:9b).

## స్థానిక సంఘము

లోకవ్యాప్తంగా ఉన్న ఒక శరీరములోనికి వారు ముంచడం పొందినది మొదలుకొని, పిలువబడిన జనులు, కేవలం పిలువబడినవారే అనబడకుండ – క్రైస్తవులనబడిన వీరు, *ekklesia* యందు సమకూర్చబడి, ఈ సందర్భంలో అదే మాటతో స్థానిక సంఘం అనబడ్డారు (1 కొరింథీ. 11:18; 14:23). స్థానిక సంఘాన్ని వర్ణించడానికి పరిశుద్ధాత్మ: *Sunagoge* అనే మరో పదాన్ని ఉపయోగించాడు. "కలిసి నడిపింపబడు, సమాజము, కూటమి" అని (యాకోబు 2:2) దానికి అర్థము.

ప్రభువును ప్రేమించేవారు ఎన్నడును సమాజముగా కూడుట మానరు (Gk.: *episunagoge*; హెబ్రీ. 10:25). సమాజముగా కూడుట మానవద్దనేది ఒక వైపు దైవాదేశమైయుండడంతో పాటు, వారు కలిసియుండడాన్ని ఆనందంగా అనుభవిస్తారు. సాధారణమైన జనులు స్నేహంగా ఉంటారు. బహుమంది స్నేహితులుగలవాడు నష్టపడును. సహోదరుని కంటెను ఎక్కువగా సన్నిహితులైన స్నేహితుడు కలడు. "బహుమంది స్నేహితులు గలవాడు స్నేహంగా ఉండాలి" అని KJV అన్నది (సామెతలు 18:24). ఒంటరిగాడుగా ఉండడం అసమంజసం. "వేరుండగోరువాడు స్వేచ్ఛానుసారముగా నడచువాడు అట్టివాడు లెస్సైన జ్ఞానమునకు విరోధి" (సామెతలు 18:1).

స్థానిక సంఘానికి సంబంధించి, "... ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా అలాగు చేయుచు ..." (హెబ్రీ. 10:25). ఏ దినము? తీర్పు దినమా? అది అసాధ్యమైన భావన, ఎందుకంటే, "ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు ఎవడును ఎరుగడు" (మత్తయి 24:36a); ఆ దినం దొంగవచ్చునట్టు వచ్చును (1 థెస్స. 5:4).

ఏ దినము? క్రీ.శ. 70లో యెరూషలేము యొక్క నాశన దినమా? ఆ దినము సమీపించడం జనులు చూడగలరు కాని, ఆ దినాన క్రైస్తవులు ఏకంగా కూడుకొనేది కాదు: "అప్పుడు యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను" (మత్తయి 24:16).

ఏ దినము? ప్రభువు దినమా? వారములో మొదటి దినమా? ఆ దినం సమీపించడం క్రైస్తవులు అప్పుడు చూడగలిగేవారు, యిప్పుడు కూడా చూడగలుగుతారు. సోమవారం నుండి శనివారంవరకు వారు చూడగలరు. పౌలు త్రోయలో తొందర ప్రయాణంలో

ఉన్నా, “ఏడు దినాలు ఆగిపోయాడు (సోమవారం నుండి ఆదివారం వరకు).” (ఎక్కడ?) త్రోయలో. (దేనికి?) వారంలో మొదటి దినాన క్రైస్తవులతో సమాజంగా కూడి రొట్టె విరవడానికి (అపొ. 20:6, 7; 16వ వచనం కూడా చూడు). తాను త్రోయలో నిలిచి యున్న కారణంలాటిదే కాబోలు, పౌలు పొతుయొలీలో ఏడు దినాలు ఆగాడు (అపొ. 28:13, 14).

క్రీ.శ. 101లో, క్రైస్తవులు “సబ్బాతును ఏ మాత్రము అనుసరించుటలేదు, కాని ఆయన ద్వారా మా జీవము ఉబికి వచ్చినందున, మేము ప్రభువు దినాన్ని ఆచరిస్తున్నామని” ఇగ్నేషియస్ వ్రాశాడు. క్రీ.శ. 150లో, “ప్రతి ఆదివారాన దైవ ఆరాధనలో ప్రాముఖ్యమైన భాగంగా ఏర్పరచబడిన ప్రభురాత్రి భోజనం యొక్క వైభవంతో జరిపే ఉత్సవం యింకా జరుపబడుతుందని” జస్టిన్ మార్టియర్ వ్రాశాడు. రెండవ శతాబ్దపు డాక్యుమెంట్ అయిన *The Didache of the Apostles* యిలా అంటుంది: “ప్రతి ప్రభువు దినాన (క్రైస్తవులు) రొట్టె విరిచి కృతజ్ఞతాస్తుతులు చెల్లించడానికి కూడి వస్తారు.”

## సార్వత్రిక సంఘము

తండ్రియొక్క సంకల్పంలో శిఖరాగ్రము, మరియు అంతిమ లక్ష్యం సార్వత్రిక కూటమి, అన్ని కాలములలో (యుగములలో) సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొక్క మహోత్సవు కూటమి. వేవేలకొలది దేవదూతల సమూహముతో కూడ వారు జతకూడతారు, అందరిని కలిపే ఆ మహోత్సవం, *paneguris* (హెబ్రీ. 12:23). ప్రేరేపింపబడిన ఈ మిశ్రమ పదం: *pan* అంటే “అందరు,” మరియు *aguris*, అంటే “సమాజం” అని అర్థమిచ్చే మిశ్రమమైన పదం.

ఇశ్రాయేలీయుల ప్రత్యేకమైన పండుగ దినాన, “నీవు నిశ్చయముగా సంతోషింప వలెను” అని దేవుడైన యెహోవా వారికి ఆజ్ఞాపించాడు (ద్వితీయో. 16:15). అలాటి పండుగను గ్రీకు పాత నిబంధన *paneguris* అని పిలిచింది (యెహెజ్కేలు 46:11; హోషేయ 2:11; 9:5). గ్రీకు ప్రజలలో, *a paneguris* ఒలింపిక్ గేమ్సు వద్ద జరిగే మహోత్సవం. క్రైస్తవుల మధ్య, *paneguris* అనేది అన్ని తరాలలో విమోచింపబడిన వారందరితో కూడా జరిగే అంతములేని మహోత్సవమై, పరలోకమందును భూమిమీదను ఉన్న దేవుని కుటుంబము – నరులు మరియు దేవదూతలందరు అందులో జతగూడతారు (ఎఫెసీ. 3:15).

హెబ్రీ. 12:22లో హెబ్రీ రచయిత లోపంలేని వర్తమాన కాలాన్ని ఉపయోగించిన కారణాన, ఒక విధంగా, క్రైస్తవులు యిప్పటికే *paneguris*ను అనుభవిస్తున్నారని చెప్పవచ్చు. ఇప్పుడు కూడా, వారు ఆత్మసంబంధమైన సహవాసము కలిగియున్నారు–వీరు స్థలానుగుణంగా వేరు చేయబడినా – దేవుడును, దేవుని పక్షంగా ఉన్న సజీవులే గాని, మృతులే గాని అందరు సహవాసము కలిగియున్నారు (1 యోహాను 1:3).

అయినా, దాని సంపూర్ణమైన భావంలో – అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో క్రైస్తవులు నిత్యరాజ్యములో కూర్చుండేవరకు – ధవళమైన ఆ మహా సింహాసనమును, మహోన్నతుడగు దేవుని ముఖాన్ని వారు చూచేవరకు – సార్వత్రికమైన ఆ సమాజ కూటమి

యింకా భవిష్యత్తులోనే ఉంది (మత్తయి 8:11; ప్రకటన 20:11; 22:4).

## ముగింపు

"చర్చ్" (సంఘం) అంటే, అప్పుడు, పిలువబడిన దేవుని ప్రజల కూటమి. అంటే, ఆ గుంపులోని జనులు దేవుని పిలుపుకు జవాబుగా పాపమును విడిచిపెట్టి ఆయనకు విధేయులై జీవించడానికి వచ్చినవారన్న మాట. ఆయనను ఆరాధించడానికి వారు క్రమముగా కూడుకొంటారు, మరియు కాలాంతంలో పరలోకమందు విధేయతతో దేవుని అనుసరించే వారందరితో కూడిన సమాజంలో వీరు కలిసికొంటారు.

---

సూచనలు

[1]ఇదే పదము యోహాను 20:11లో ఉపయోగించబడింది. "వంగి సమాధిలో చూడగా." [2]Alexander Campbell, "King James' Instructions," *The Christian Baptist*, vol. 2 (Buffaloe, Va.: By the author, 1827; reprint, Nashville: Gospel Advocate Co., 1955), 78. [3]*The Sacred Writings of the Apostles and Evangelists of Jesus Christ, Commonly Styled The New Testament* (*The Living Oracles*), trans. George Campbell, James Macknight, and Philip Doddridge, with prefaces, various emendations and an appendix by Alexander Campbell (n.p., 1826; reprint, Nashville: Gospel Advocate Co., 1954).